


# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## కావలిలో పోలీస్ 30 యాక్ట్ అమలులో ఉంది



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త** కావలి పట్టణంలో పోలీస్ 30 యాక్టు అమలులో వుందని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో కానీ, రద్దీ ప్రదేశాల్లో కానీ ఎలాంటి బహిరంగ సభలు, మీటింగ్‌లు, ధర్నాలు, ఊరేగింపులు, దిష్టిబొమ్మలు దగ్ధం చేయడం లాంటివి నిర్వహించకూడదని ఆయన తెలిపారు. అలా నిర్వహించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడుతుందని ఆయన హెచ్చరికలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు 30 పోలీస్ యాక్టు అమలులో వుందని తెలిపారు.

## ముఖ్యమంత్రి పీఠం కోసం ఇన్ని కుతంత్రాలు అవసరమా.. చంద్రబాబూ



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి పీఠాన్ని ఏ విధంగానైనా దక్కించుకునేందుకు చంద్రబాబు నాయుడు కుట్రలు, కుతంత్రాలతో అల్లర్లు సృష్టించేలా చర్యలు చేపట్టడం చంద్రబాబుకు అవసరమా అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కోవూరులో శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరులో శుక్రవారం జరిగిన దాడుల్లో తెలుగుదేశం పార్టీ నేతల కార్లలో మారణయుధాలు, మద్యం సీసాలు, రాళ్ల ఉండడం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కేవలం ముఖ్యమంత్రి పీఠం కోసం ఈ విధమైన అరాచకాలు, అల్లర్లు సృష్టించడం వలన ప్రజలే ఇబ్బందులు పడతారని, మీరు చేస్తున్న మోసాలు ప్రజలకు పూర్తిగా అర్థమవుతున్నాయన్నారు. గతంలో పరిటాల రవి హత్య సందర్భంగా తాను తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా , ఒంగోలు నియోజకవర్గ పరిశీలకులుగా ఉన్నానని, ఆ సమయంలో చంద్రబాబే స్వయంగా నాకు, కరణం బలరామకృష్ణమూర్తికి ఫోన్ చేసి ఒంగోలు పట్టణంలో అల్లర్లు సృష్టించాలని, షాపులు ధ్వంసం చేయాలని, ఆర్టీసీ బస్సులు తగలబెట్టాలని చెప్పింది వాస్తవమా.. కాదా అని ప్రశ్నించారు. అంతటి నీచస్వభావం ఉన్న చంద్రబాబుకు రానున్న ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. చంద్రబాబుతో పాటు ఆయన దత్తపుత్రుడు పవన్‌కళ్యాణ్ కూడా ఆయన ఇచ్చిన స్క్రిప్టును చదువుతూ ఆయన ఇచ్చిన సూట్‌కేసులతో పబ్బం గడుపుతూ ముఖ్యమంత్రి పైనా, ప్రభుత్వంపైనా విమర్శలు చేస్తున్నారన్నారు. ఇటువంటి నీచ రాజకీయాలకు చంద్రబాబు ఆధ్యుడని, భారతదేశంలోనే చంద్రబాబు ఒక రౌడీ, గూండా అని అటువంటి వ్యక్తి ముఖ్యమంత్రి పీఠం కోసం ఎన్ని అగాయిత్యాలైనా చేస్తారని పేర్కొన్నారు. మీరిరువురు ఎన్ని పగటి వేషాలు వేసినా ప్రజలు మీ మాట నమ్మరని ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని ప్రజలు ఇప్పటికే తీర్మానించారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు ఇటువంటి అల్లర్లు, ఘర్షణలకు పోకుండా హైదరాబాద్‌లో మనవడితో కాలం వెల్లబుచ్చితే మంచిదని హితవు చెప్పారు.

**– ఇందుకూరుపేటకు జూనియర్ కళాశాల మంజూరు** కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఇందుకూరుపేట మండలానికి కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల మంజూరైందని, ఇందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణరెడ్డి మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత , ఎంపీడీవో శ్రీహరి, సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, రాష్ట్ర బొందిలి సంఘం కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, ఏపీఎం వెంకటస్వామి, ఉపసర్పంచ్ మైనుద్దీన్, ఈవోపీఆర్డీ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, వైసీపీ నేతలు అత్తిపల్లి అనూప్‌రెడ్డి, జుబేర్‌బాషా, వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ కె. ప్రసాద్,వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, మోషా, శివకుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి, శ్రీధర్, రాజగోపాల్, శివకుమార్‌రెడ్డి, వంశీ, నాగరాజు, శ్రీనివాసులురెడ్డి, తదితరులు ఉన్నారు.

## మహిళలను గౌరవించడమే మహాశక్తి ఉద్దేశ్యం



**నెల్లూరు ఆగస్టు 5, ప్రభాతవార్త–వైద్యం** మహిళల్ని గౌరవించడమే మహాశక్తి ఉద్దేశ్యమని, అందుకోసమే చంద్రబాబునాయుడు వారి కోసం ప్రత్యేకంగా ఈ మహాశక్తి కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి, నెల్లూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొంగూరు నారాయణ వివరించారు. శనివారం నగరంలోని 5వ డివిజనులో మహాశక్తి కార్యక్రమాన్ని నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు పెంచడంతో మహిళలు కష్టాలు పడుతున్నారన్నారు. మహిళలకు పెద్దపీట వేసే ఏకైక ప్రభుత్వం టీడీపీయేనన్నారు. తొలి మేనిఫెస్టోలోనే మహిళలకు చంద్రబాబు అధిక ప్రాధాన్యతను ఇచ్చారని తెలిపారు. 18 నుండి 59 ఏళ్ళ వరకు ఉన్న మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. చదువుకునే పిల్లలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తామని ఇది చరిత్రలో నిలిపోతుందన్నారు. మహిళలకు ఏడాదికి మూడు గ్యాసు సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం 2024లో టీడీపీ ఖచ్చితంగా అధికారంలోకి వస్తుందని, మహిళలకు పథకాలు అందించడమే కాకుండా కొన్ని నూతన పథకాలను కూడా రూపొందిస్తున్నారన్నారు.

## తల్లిపాలు శిశువుకు అమృతం



**వింజమూరు, ఆగస్ట్ 5ప్రభాతవార్త:**ప్ర స్తుత సాంకేతిక ఆధునిక పరిజ్ఞానం తల్లిపాలకంటే మెరుగైన ఆహారాన్ని తయారు చేయలేకపోయిందని అం దుకే తల్లిపాలు శిశువుకు అమృతమని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ మా శిలామణి పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం స్థానిక మాశిలామణి హాస్పి టల్లో వెల్‌బేబిషో నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతను వివరిస్తూ ప్రభుత్వం ప్రతి ఏటా ఆగస్ట్ 1నుండి7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వ హిస్తుందన్నారు. వారోత్సవా ల్లోతల్లి పాల విశిష్టతను వివరించడం ద్వారా నవజాత శిశువుల సరైన ఎదుగు దలకు తల్లిపాలు ప్రయోజన కరమన్నారు. శిశువు పుట్టిన గంటలోపు నుంచే తల్లులు పాలు ఇవ్వడం ప్రారం భించాలన్నారు. బిడ్డ పుట్టిన మొదటి ఆరునెలల వరకు తల్లిపాలు తప్పకుండా ఇవ్వాలన్నారు. శిశువుకు 2సంవత్సరాల వయసు వచ్చేవ రకు పాలు ఇస్తూనే సురక్షితమైన ఆహారాన్ని తినిపించే ప్రయత్నం చేయాల న్నారు. పౌష్టికాహార లోపంతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా 10మిలియన్ల చిన్నారులు మృతిచెందు తు న్నార న్నారు. కావున తల్లులు క్రమం తప్పకుండా బిడ్డకు పాలు ఇవ్వాలన్నారు. ముర్రుపాలు బిడ్డకు జీవితాంతం పనిచేసే టీకా అన్నారు. తల్లి పాలు తాగిన బిడ్డ మెదడు చురుగ్గాపనిచేయడంతోపాటు జ్ఞాపక శక్తి పెరిగేందుకు దోహదపడతాయన్నారు. గుండె, చర్మ సంబంధిత వ్యాధులు ఉబ్బసం, ఆస్తమా, బిపి, షుగర్ వ్యాధులు రాకుండా చేస్తాయన్నారు. రోజుకు శిశువుకు 12సార్లు తల్లి పాలు ఇవ్వాలన్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి అనేక రకాల క్యాన్సర్‌లు రాకుండా కాపాడతాయన్నారు. ఈకార్యక్రమంలో మెడికో హాస్పిటల్ గుండె వైద్యనిపుణులు డాక్టర్ జయరాం, స్థానిక సర పంచ్ సృజన, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ మాశిలామణి సతీమణి నిర్మల, కుమార్తె సాలిని, హాస్పిటల్ సిబ్బంది హెప్సిబ, మల్లిఖార్జున, కీర్తన, సాలిని, ప్రేమలీల, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజు ఫామ్-ఎఫ్‌ని అప్‌లోడ్ చేయాలి

**నెల్లూరు ఆగస్టు 5, ప్రభాతవార్త–వైద్యం** జిల్లాలోని ప్రతి స్కానింగ్ సెంటర్‌లు విధిగా ఫామ్–ఎఫ్‌లను సంబంధిత వెబ్ పోర్టల్‌లో ప్రతిరోజు అప్‌లోడ్ చేయాలని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం పెంచలయ్య ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి ఒక్క స్కానింగు సెంటర్ ప్రతిరోజు ఆన్‌లైన్‌లో పొందుపరచకుండా నిర్లక్ష్యం వహించినా ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఆయా స్కానింగు సెంటర్లను సీజ్ చేయబడమే కాకుండా 5రెట్లు వరకు జరిమానా విధించబడుతుందని పెంచలయ్య ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సీసీఆర్సీ కార్డుల మంజూరులో నెల్లూరు జిల్లా ప్రథమ స్థానం



– కలెక్టర్‌ను అభినందించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**నెల్లూరు అర్బన్, ఆగష్టు 5, ప్రభాతవార్త** 2023 ఖరీఫ్‌కు సంబంధించిన సీసీఆర్సీ(కౌలు రైతుల దృవీకరణ) కార్డులు మంజూరులో రాష్ట్రంలోనే శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచినందుకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి జిల్లాకలెక్టర్ హరినారాయణన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కౌలు రైతుల దృవీకరణ కార్డులు జారీలో జిల్లాకు నిర్ధేశించిన 22,950 కార్డుల లక్ష్యానికి మించి 29,576 కార్డులను మంజూరు చేసి, 128.87శాతం లక్ష్యాన్ని సాధించడం పట్ల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. శనివారం గృహనిర్మాణాలు, రీసర్వే, జాతీయ రహదారులకు భూసేకరణ, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి, వ్యవసాయ, పశు సంవర్ధకశాఖల ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాల పురోగతి, హ్యాండ్లూమ్‌డే, స్వమిత్వ, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం, ఆడుదాం ఆంధ్ర, వైఎస్సార్ అచీవ్‌మెంట్ అవార్డ్సు తదితర అంశాలపై అన్ని జిల్లా కలెక్టర్లతో రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ 2023 ఖరీఫ్‌కు సంబంధించి సీసీఆర్సీ(కౌలు రైతుల దృవీకరణ కార్డులు) మంజూరులో రాష్ట్రంలోనే శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని సీసీఆర్సీ జారిలో మిగిలిన జిల్లాలు నిర్ధేశించిన లక్ష్యంమేరకు సాధించేలా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి, హౌసింగ్ కార్యక్రమం కింద చేపడుతున్న గృహ నిర్మాణాల పురోగతిపై సమీక్షిస్తూ, స్టేట్ కన్వర్షన్‌పై రాష్ట్ర ప్రభుత్వం సూచించిన విధంగా ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను అమలు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఈనెల 20వ తేదీ లోపు 5 లక్షల ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించడం జరిగిందని, అందుకనుగుణంగా ఇప్పటి వరకు 4.71 లక్షల ఇల్లు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన ఇళ్ల నిర్మాణాలను నిర్ధేశించిన గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, అంతర్గత రోడ్లు తదితర మౌలిక సదుపాయాలతో ప్రతి జిల్లాలో ఒక జగనన్న లేఅవుట్లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న రీ సర్వే కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్ధేశించిన టైమ్ లైన్‌లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్‌లు, డిజిటల్ లైబ్రరీ తదితర ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతిపై సీఎస్ సమీక్షిస్తూ ప్రభుత్వం నిర్ధేశించిన గడువు లోపు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని చెప్పారు. నా భూమి-నాదేశం(మేరి మిట్టి, మేరా దేశ్) నేల తల్లికి నమస్కారం– వీరులకు వందనం అనే నినాదంతో మన సాంస్కృతిక మూలాలను, జాతీయ గుర్తింపును కాపాడుకోవడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పే విధంగా జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులతో కూడిన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం కింద గ్రామ, వార్డు, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో 4 దశల్లో అక్టోబరు 2 నుంచి నవంబరు 3వరకు చేపట్టేందుకు కార్యచరణ ప్రణాళికను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ యు.హరినారాయణన్, అసిస్టెంట్ కలెక్టర్ సంజన సింహా, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, హౌసింగ్, డ్వామా, ఏపీఎంఐపీ పీడీలు నాగరాజు, వెంకటరావు పాల్గొన్నారు.

# ముర్రుపాలలో వ్యాధి నిరోధక శక్తి



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని, పుట్టిన వెంటనే ముర్రుపాలు తాగించడం వలన వారిలో వ్యాధినిరోధక శక్తి పెరగడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భవతులకు, బాలింతలకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వాటి విశిష్టతను వివరించడమే కాకుండా వైఎస్సార్ సంపూర్ణ ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువు ఎదుగుదలకు తల్లిపాలు శ్రేయస్కరమని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి గర్భవతి మంచి బలవర్ధకమైన పోషకాహారం తీసుకోవాలన్నారు. ఇంతటి ప్రాధాన్యత ఉండడంతోనే ఈ విషయాన్ని తల్లులకు వివరించేందుకే ప్రభుత్వం ఆగస్టు నెలలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

తల్లిపాల వలన బిడ్డకు ప్రోటీన్‌లు అంది మెదడు వికసించడంతో పాటు శిశువుకు సమతుల్యమైన ఆహారం అందుతుందన్నారు. ముఖ్యంగా తల్లిపాలలో బిడ్డకు అవసరమయ్యే విటమిన్‌లు పుష్కలంగా లభిస్తాయన్నారు. వీటితో పాటు తల్లిపాలలో లాక్టోజ్ ఉండడంతో కాల్షియం నిల్వలు బిడ్డలో పెరిగి రక్తహీనత బారిన పడకుండా కాపాడతాయన్నారు. తల్లి బిడ్డకు ముర్రుపాలు ఇవ్వడంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. గర్భదానం తరువాత రక్తస్రావం ప్రమాదం తొలగి త్వరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. తల్లికి పాలు పుష్కలంగా రావాలంటే గర్భిణిగా ఉన్నప్పుడే మంచి పోషకాహారం గల గుడ్లు, చేపలు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. సీడీపీవో జ్యోతి మాట్లాడుతూ తల్లిపాల ఆవశ్యకతపై గర్భిణులు, బాలింతలకు మరింత అవగాహన కల్పించేలా అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏసీడీపీవో అరుణ, సూపర్‌వైజర్లు, రాధిక, ప్రమీలలు పలు సూచనలు చేశారు. అనంతరం పోషకాహారం కిట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌లు ఉమా, ప్రసన్న, సుమిత్ర, పద్మావతి, రమణి, నాగభూషణమ్మ, నిర్మల, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## ఎవరి అనుమతితో ఏరియా ఆసుపత్రిలో ప్లంబర్ నియామకం చేశారు?



**కందుకూరు, ఆగస్టు5, ప్రభాతవార్త** శనివారం మధ్యాహ్నం స్థానిక ఏరియా ఆసుపత్రిలో జరిగి ఏహెచ్ అబి. వృద్ధి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రకాశం జిల్లా అమ్మన ్బ్రోలుకి చెందినటువంటి ప్లంబర్ను ఆ జిల్లా డిఎంఅం డ్‌హెచ్వో ఏ అధికారంతో ఇక్కడ నియమించార ని, ఆయన ప్రశ్నించారు. మాకు ఉన్నటువంటి ఉద్యోగ అవకాశాలను ఏమాత్రం వదులుకోమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఖరాకండిగా చెప్పారు. ప్లంబర్ నియామక ఆర్డర్ కాపీ ఎవరివ్వాలని, ఆయన హెచ్డీసి కాపీ బాధ్యుల నుప్రశ్నించారు. జాబ్ నోటిఫికేష్ ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు? ఆ ఉద్యోగ అర్హతలు ఏమిటి? ఉద్యోగ నియా మకానికి అవలంభించినటువంటి విధివిధానాలు ఏమిటి? ఇవన్నీ నీగ్గ తేల్చాలని ఆయన అన్నా రు. అనుభవం, అర్హతలు, లేకుండా ప్లంబర్ను ఎలా నియమిస్తారని, కందుకూరు ఏరియా ఆసుపత్రి నెల్లూరు డిసిహెచ్ పరిధిలో ఉందనే విషయాన్ని ప్రకాశం డిఎమ్అండ్‌హెచ్వో విస్మరించడం ఏమిటని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. ప్లంబర్ నియామకాన్ని తాను ఆమోదించబోనని నిక్కచ్చిగా ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమా వేశంలో ఏహెచ్ సూపరిండెంట్ డాక్టర్ శకుంతల, డాక్టర్ ఇంద్రాణి, వైద్యులు పాల్గొన్నారు. ఏరియా ఆసుపత్రిలో చిన్నారులు ఆడుకునేందుకు ప్లేరూమ్ ప్రారంభం.. స్థానిక ఏరియా ఆసు పత్రిలో చిన్నా రులు ఆడుకునేందుకు ప్లేరూమ్ ను ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి శనివారం లాం ఛనంగా ప్రారం భించారు. చిన్నపిల్లలు ప్లేరూమ్ ఆడుకోవడానికి ఏర్పాటు చేసినటువంటి వివిధ రకాల ఆట వస్తువుల ను, బొమ్మలను పరిశీలించారు. ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ శకుం తల, వైద్యులు డాక్టర్ ఇంద్రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని ఇసుకరీచ్‌ను ఆపండి



**అనంతసాగరం, ఆగస్ట్ 5ప్రభాతవార్త:** మండలంలోని పడమటికంభంపాడు ఇసుకరీచ్‌ను ఆపాలంటూ గ్రామస్తులు శనివారం అడ్డుకున్నారు. ఈసందర్భంగా పడమటికంభంపాడు గ్రామస్తులు రీచ్‌లో అక్రమంగా తరలిస్తున్న ఇసుకలారీలను నిలిపివేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారికంగా చాలా ఇసుక రీచ్‌లను నిలుపుదల చేశారని దానిలో పడమటికంభంపాడు ఇసుకరీచ్ కూడా ఒకటన్నారు. అక్రమ రశీదులు ఇస్తూ ఇసుకతరలిస్తున్నారని ఇష్టానుసారంగా పరిమితులకు మంచి తవ్వకాలు చేస్తునా న్నరన్నారు. వెంటనే అక్రమంగా తరలిస్తున్న ఇసుకరీచ్‌ను ఆపాలంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దేశంలో ప్రజా సంఘాలు ఏకం కావాలి



**ఆత్మకూరు, ఆగస్ట్ 5ప్రభాతవార్త:** భారతదేశంలో ప్రజా సంఘాలు ఏకమై ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నడుంభిగించి ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర నాయకులు ఎం. వెంకయ్య కోరారు. ఆత్మకూరు పట్టణంలోని శ్రీధర్‌గార్డెన్స్‌లో సిపిఐ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతుల్లో భాగంగా రెండవరోజు శనివారం విజయవంతంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంఘాలు వాటి ఆవశ్యకత గురించి వివరించారు. ప్రపంచీకరణ, ఆధునీకరణ గురించి చర్చించారు. ఒక భారతదేశంలోనే ప్రజా సంఘాలు ఏర్పడ్డాయన్నారు. బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా పోరాడి రష్యాలో అధికార సోషలిస్ట్ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. దేశ స్వాతంత్ర్యంలో 19సంవత్సరాల వయసులోనే పిడికిలి భిగించిన కత్తర్‌సింగ్‌ను ఉరితీశారన్నారు. ఆ సమయంలో కత్తర్ సింగ్‌ను తన చిరకాల కోరిక ఏమని అడిగితే హక్కుల కోసమే పోరాడేందుకు ఎన్ని సార్లు అయినా ఉరికంభం ఎక్కేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారని ఆయన ఈసందర్భంగా గుర్తు చేశారు. ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ కులం, మతం, వర్గం అనే అంశాలగురించి ఆయన ప్రస్తావించారు. సామాజిక వివక్షత అంటే కులవివక్షత అన్నారు. పార్టీ నిర్మాణంలో ప్రజా సంఘాల ఆవశ్యకత , పార్టీల ఆవశ్యకతను గురించి వివరించారు. రాష్ట్ర నాయకులు రామానాయుడు మాట్లాడుతూ ఒక భారతదేశంలో మాత్రమే కులాలున్నాయన్నారు. ప్రపంచంలో ఎక్కడా కుల వ్యవస్థ లేదన్నారు. భారతదేశంలో 6740కులాలున్నాయన్నారు. దీన్నే సంపూర్ణ గ్రామీణ వ్యవస్థగా కొనసాగిందన్నారు. కులం హోదాను మాత్రమే ఇచ్చిందని , యోగ్యతను, అర్హతను ఇవ్వలేదన్నారు. పార్టీ నియమనిబంధనలు పాటిస్తూ పార్టీలను బలోపేతం చేసే విధంగా అన్ని ప్రజా సంఘాలు ముందుకు నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యదర్శి దామా అంకయ్య, ఆత్మకూరు నియోజకవర్గ కార ్యదర్శి యామల మధు, జిల్లా రైతు సంఘం కన్వీనర్ షేక్ షాన్వాజ్, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, పెనుబర్తి పార్వతమ్మ, కె. దుర్గాబాబు, ఆర్. నాగయ్య, కావలి, సంగం, మర్రిపాడు నాయకులు పాల్గొన్నారు.

## బ్యాంక్ పురోభివృద్ధికి పాటుపడతాను



**ఆత్మకూరు, ఆగస్ట్5ప్రభాతవార్త:** ఆత్మకూరు సిండికేట్ ఫార్మర్ సొసైటీ ఆర్థికంగా అభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషి చేస్తూ ముందుకు నడిపిస్తానని ఆ సొసైటీ చైర్మెన్ సానా వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతకుముందు చైర్మెన్, మరో ఇద్దరు సభ్యులు చల్లా కృష్ణారెడ్డి, ఎం.కామాక్షిరెడ్డిలు కార్యాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సన్మాన సభలో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు మాజీ ఎంపి మేకపాటి రాజమోహన్‌రెడ్డి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డిల సహకారంతో తాను చైర్మెన్‌గా బాధ్యతలు స్వీకరించానన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బ్యాంక్ అభివృద్ధికి, రైతు సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. మాజీ చైర్మెన్ నాగులపాటి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ తాను మూడున్నర సంవత్సరాలుగా సొసైటీ చైర్మెన్‌గా పనిచేశానని, తన హయాంలో నష్టాల్లో ఉన్న బ్యాంక్‌ను నేడు 50లక్షల రూపాయల ఆదాయాన్ని సమకూర్చానని, తన హయాంలో తనకు సహకరించిన బ్యాంక్ అధికారులకు, రైతులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు . అనంతరం నూతన పాలకవర్గాన్ని బ్యాంక్ అధికారులు, రైతులు సన్మానించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు రూరల్ ఎంపిపి కేతా వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు వైసిపి కన్వీనర్ అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, ఆత్మకూరు మున్సిపల్ జెజిఎస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, సొసైటీ మేనేజర్ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## పేదల ఆకలితీర్చేందుకే అన్న క్యాంటీన్



**వింజమూరు, ఆగస్ట్5ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయంలో భాగమైన అన్నక్యాంటీన్‌ను పేదల ఆకలి తీర్చేందుకు 'మన'ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి క్యాంటీన్‌ను ఏర్పాటు చేసి 100రోజులు పూర్తిచేసుకున్నారని మండల టిడిపి కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి , టిడిపి జిల్లా కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం వింజమూరులో మన ఫౌండేషన్ చైర్మెన్ మన్నేటివెంకటరెడ్డి ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ 100రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా సంబరాలను నిర్వహించారు. ఈసందర్భంగా గొంగటి రఘునాథరెడ్డి కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ఉదయగిరి నియోజకవర్గంలో ఉదయగిరి, వింజమూరు ప్రాంతాల్లో ఈ ప్రాంత వాసి అయిన మన్నేటి వెంకటరెడ్డి క్యాంటీన్ ఏర్పాటు చేసి రోజుకు వందలాదిమంది ఆకలిని తీరుస్తున్నాడన్నారు. గతంలో ఎఎంసి చైర్మెన్‌గా పనిచేసిన వెంకటరెడ్డి సేవా కార్యక్రమాలను నాటి నుండే అలవర్చుకొని తాను పుట్టినప్రాంతంలో పేదలకు సహాయం చేయాలనే తలంపుతో ఎన్నో సేవా కార్యక్రమాలను చేపట్టారన్నారు. అన్న క్యాంటీన్ వలన కూలిపనిచేసుకునేవారు, వింజమూరు పట్టణానికి వచ్చిన వారు, చిరు వ్యాపారులు, ప్రయాణీకులు ఈ క్యాంటీన్‌ద్వారా ఆకలితీర్చుకుంటాన్నారు. నియోజకవర్గంలో వేసవి కాలంలో అనేక ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు అందించారన్నారు. నేడు రాష్ట్రంలో ఇలాంటి క్యాంటీన్‌ల ఏర్పాటు మచ్చుకైనా లేదన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం మొత్తం అన్న క్యాంటీన్‌లు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీరిస్తే నేడు ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాటన్నింటిని కూల్చివేసిందన్నారు. అయినా రాష్ట్రంలో చంద్రన్న సైనికులు చంద్రబాబు ఆశయసాధనకు స్వచ్ఛందంగా సొంత నిధులను వెచ్చించి క్యాంటీన్‌లను ఏర్పాటు చేసి పేదల ఆకలితీరుస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో ఉదయగిరి మార్కెట్‌కమిటీ మాజీ డైరెక్టర్ గురజాల వాసునాయుడు, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, నాయకులు వై.శ్రీనివాసులునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ డి వార్మింగ్ డే పై అవగాహన సదస్సు



**ఉలవపాడు, ఆగస్టు5 ,ప్రభాతవార్త** ఈ నెల 10వ తేదీన జరుగు నేషనల్ డి వార్మింగ్ డే (జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం) సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల పరిషత్ కార్యాలయం నందు అవగాహనా సదస్సు నిర్వహించారు. నులిపురుగుల నివారణ కొరకు పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ అల్బెండా జోల్ మాత్రలు వేయాలని ఎంపి డివోఎల్ చెంచమ్మ సూచించారు. ఈ అల్బెండజోల్ యొక్క ప్రాముఖ్యత, నులిపురుగుల వల్ల కలిగే నష్టాలు, మాత్ర వేసుకన్న తర్వాత వచ్చే దుష్ప్రభావాలకు ఏ రకమైనటువంటి చర్యలు తీసుకోవాలో వైద్యాధికారిణి రమ్యజ్యోతి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ప్రసాద్‌రావు, పివి రమణయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంగదేవిపల్లిలో తల్లిపాల వారోత్సవాలు



**సైదాపురం ఆగష్టు 5 ప్రభా తవార్త** రాపూరు ఐసిడిఎస్ పరిధిలోని సైదాపురం సెక్టార్ గంగదేవిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాధిక గర్భిణి స్త్రీలకు బాలింతలకు పౌష్టికాహారం పంపిణి చేసి తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు భవాని, పద్మప్రియ, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించడంపై ధర్నా



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను దారి మళ్లించడంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని బిజెపి నేతలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షులు కుట్టుబోయిన బ్రహ్మానందం, రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, అసెంబ్లీ మాజీ కన్వీనర్ సి.వి.సి.సత్యంలు పాల్గొని మాటాడారు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రామ పంచాయతీలకు వచ్చే నిధులను పంచాయతీలకు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించడాన్ని నిరసిస్తూ ఈ నెల 10వ తేది కలెక్టరేట్ ముందు బిజెపి తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని వారు కోరారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆదేశాల మేరకు పంచాయతీలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు బిజెపి నెల్లూరు శాఖ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలకతీతంగా సర్పంచ్‌లు, పార్టీ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద దాదాపు 34 వేల కోట్ల నిధులు మంజూరు చేస్తే పంచాయతీలలో ఒక్క రూపాయి లేకుండా రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. విద్యుత్ బకాయిలు, తదితర వాటికి వాడేసిందన్నారు. గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలన్నారు. అలాంటి గ్రామాలు అభివృది చెందాలంటే రోడ్లు, విద్యుత్, మంచినీరు, విద్య అవసరమన్నారు. గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కింద నిధులు కేటాయిస్తే ఒక్క రూపాయి కూడా పంచాయతీ అకౌంట్లలో లేకుండా చేసిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి దక్కిందన్నారు. పంచాయతీ ఎన్నికలలో గ్రామ సర్పంచ్‌గా గెలిచిన సర్పంచ్‌లు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక మొహం చాటేసే పరిస్థితి దాపురించిందన్నారు. రిజర్వేషన్లలో పలు రకాల వృత్తుల నుంచి వచ్చి గెలిచిన వారు ఆకరికి సర్పంచ్ హోదాలో వాళ్ల వృత్తులలో పని చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. సర్పంచ్‌లకు మద్దతుగా బిజెపి పార్టీ నిలబడాలని మహాధర్నా చేపట్టడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిజెపి పట్టణ కార్యదర్శి మందా కిరణ్‌కుమార్, ఎస్సీ మోర్చ జిల్లా కార్యదర్శి మందా శ్రీనివాసులు, మహిళా మోర్చ జిల్లా ఉపాధ్యక్షురాలు పద్మావతి శ్రీదేవి, బిజెపి నేతలు మర్రి శివప్రసాద్, తిరుపతిస్వామి, మనోజ్‌కుమార్, సవీంద్ర, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ని కలిసిన అళహరి, సమ్మన



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త** మంగళగిరి కేంద్ర కార్యాలయంలో శని వారం జరిగిన జనసేన పార్టీ అఖిలపక్ష సమావేశానికి జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, జిల్లా కార్యదర్శి సమ్మన వెంకట సుబ్బయ్యలు పాల్గొన్నారు. నాదెండ్ల మనోహర్‌ను వారు కలిసి ముచ్చటించారు. త్వరలో కావలికి వస్తానని తెలిపారు. ఈ సమావేశంలో పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఎప్పుడు ఏ ఇబ్బంది కలిగినా స్పందిస్తామన్నారు. కావలిలో బిజెపి నాయకుడు మెడ మీద పోలీస్ కాలు పెట్టి తొక్కుతున్న విషయాన్ని తన ట్విట్టర్ ద్వారా చూడటం జరిగిందన్నారు.

## దళిత,గిరిజన సంక్షేమ హాస్టళ్లలో మోసం చేయడం జగనన్నకు తగదు



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త** దళిత, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు కింద అభివృద్ధి చేపడతామని మోసం చేయడం జగనన్నకు తగదని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి తెలిపారు. శనివారం కావలి పట్టణంలోని సంక్షేమ హాస్టళ్ళ కాంప్లెక్స్‌లో శిథిలావస్థలో వున్న హాస్టళ్ళ వద్ద దళిత సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జగనన్న ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయలతో దళిత, గిరిజన సంక్షేమ హాస్టళ్ళను అభివృద్ధి చేపడతామని చెప్పి మోసం చేశారన్నారు. బాత్‌రూమ్‌లలో తలుపులు, కిటికీలు, ఆడ పిల్లలకు బాత్‌రూమ్‌ల వసతి కల్పిస్తామని చెప్పాడన్నారు. ఇప్పటి వరకు ఒక్క హాస్టల్‌ను కూడా సంక్షేమ హాస్టళ్లలో నాడు-నేడు పనులు జరగలేదని తెలిపారు. 150 హాస్టళ్లు వుంటే 75 హాస్టళ్ళను రద్దు చేశారన్నారు. అది గ్రామీణ ప్రాంతాలలో వున్న బాలికల హాస్టళ్లను రద్దు చేశారన్నారు. బాలికలు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుకొని దూర ప్రాంతాల నుంచి రాలేక ఉపాధి కార్మికులుగా మిగిలిపోతున్నారన్నారు. జగనన్న వెయ్యి కోట్లు కాదు కదా వెయ్యి పైసలు కూడా హాస్టళ్లకు ఖర్చు పెట్టలేదన్నారు. మూడు నెలల నుంచి హాస్టళ్లకు డైట్ బిల్లులు కూడా చెల్లించలేదన్నారు. దళిత, గిరిజనులు మాత్రమే చదువు లేక బాలకార్మికులుగా మారుతుంటే డబ్బున్న వర్గాలు శరవేగంతో అభివృద్ధి చెందుతున్నారన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి కార్పొరేషన్లు అన్ని రద్దు చేసి కనీసం రుణ సౌకర్యం లేకుండా చేశారన్నారు. ఎన్నికలు సమీపిస్తుంటే ఈ మూడు నెలలో సంక్షేమ హాస్టళ్లను ఎలా అభివృద్ధి చేయగలరని ప్రశ్నించారు. దళిత, గిరిజనులను ఎందుకు మోసం చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ముక్కు మోహన్‌రావు, బ్రహ్మయ్య, ఏడుకొండలు, గోళ్ళ తిరుపతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆడుదాం ఆంధ్ర క్రీడలను విజయవంతం చేయాలి



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఆంధ్రరపదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం ఆంధ్ర క్రీడలు అక్టోబర్ 2వ తేది నుంచి ప్రారంభం కానున్నాయని, వీటిని విజయవంతం చేసేలా సమిష్టికృషి అవసరమని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆడుదాం ఆంధ్ర క్రీడలపై కోవూరు మండలంలోని అన్ని పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఈ క్రీడా పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. మొత్తం ఈ పోటీలను ఐదు కేటగిరీలలో రూపొందించేలా ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు సమిష్టి కృషితో ఈ పోటీలను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. క్రికెట్, కబడ్డీ , వాలీబాల్, ఖోఖో, బాడ్మింటన్ క్రీడలను ఈ పోటీల్లో గ్రామ స్థాయి నుంచి మండలస్థాయి వరకు నిర్వహించడం జరుగుతుందని, 17 సంవత్సరాలు పైబడిన యువతీ యువకులు ఈ పోటీలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో మండల కోఆర్డినేటర్ ఎం. దేవిక, మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ, ఫిజికల్ డూరెక్టర్లు పి. డెలీల, కె. నాగరాజు, ఎం. మధుసూదన్‌రావు, పీఈటీలు కె. సాయితేజ, ఐ. రమేష్‌బాబు, బీవీ సుబ్బమ్మలు ఉన్నారు.

## వాత్సల్య ఆశ్రమంలో న్యాయవిజ్ఞాన సదస్సు



**నెల్లూరుటౌన్, ఆగస్ట్5, ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని వాత్సల్య, వానప్రస్త వృద్ధుల ఆశ్రమంలో శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. జిల్లా న్యాయసేవ అధికారసంస్త చైర్మన్, జిల్ల ప్రధానన్యాయమూర్తి డాక్టర్ సి.యామిని ఆదేశాలమేరకు న్యాయసేవా అధికారసంస్త కార్యదర్శి సీనియర్ సివిల్‌జడ్జి కె.వాణి ఆద్వర్యంలో జరిగిన ఈసదస్సులో పిల్లలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతు బాలలందరు పుట్టుకతోనే కొన్ని ప్రాదమిక హక్కులను పొందడంతోపాటు తల్లి, దండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం, దేశంపట్ల కొన్ని విధులు భాద్యతలను కూడా కలిగివున్నారని పేర్కొంటు భారతరాజ్యాంగం గురించి వివరించారు. తల్లి, దండ్రలను కుటుంబంలోని ఇతర వయోవృద్దులను వృద్యాప్యంలో నిర్లక్ష్యంచేయడం హేయమైనచర్యగ ఆమె పేర్కొన్నారు. తల్లి, దండ్రులను, వృద్దులను నిర్లక్ష్యంచేయరాదని వీరి రక్షణకోసం2007వసంవత్సరంలో తల్లి, దండ్రులు సీనియర్ సిటిజన్‌ల పోషణ సంక్షేమం చట్టం అమలులోకి వచ్చిందని చెప్పారు. వారికి వారు పోషించుకోలేని తల్లి దండ్రులు సంపాదన, పోషణ అవసరాలకు సరిపడ లేని తల్లి, దండ్రులు కనీస సౌకర్యాలు వారి సంతానం అంటే కొడుకు, కూతరు, మనుమలు, మనుమరాళ్ళు నుండి పొందేందుకు న్యాయస్తానంలో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్గనైజింగ్‌సెక్రటరి సాంబశివరావు, వార్డన్ గిరి, హెచ్.ఎం మధుసూదన్‌రెడ్డి పారాలీగల్ వాలంటీర్ ఎం.పెంచలనరసయ్య పాల్గొన్నారు, ఈసందర్భంగ ఆశ్రమంలోని బాలలకు, వృద్దులకు జడ్జి వాణి ఆహార పదార్థాలను అందజేశారు.

## గీతాంజలిలో ముగిసిన అధ్యాపకుల అవగాహన సదస్సు



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థులకు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన అంశాలపై వారిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో గత ఐదు రోజులుగా జరుగుతున్న సైబర్ సెక్యూరిటీ బిగ్ డేటా అనలెటిక్స్ అవగాహన సదస్సు శనివారం ముగిసింది. తమ కళాశాలలో ఇటువంటి అవగాహన సదస్సులను తరచుగా నిర్వహించి అధ్యాపకులకు మరింత శిక్షణ ఇచ్చేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు. అదేవిధంగా అధ్యాపకులు నేర్చుకున్న నూతన విధివిధానాలను తరగతి గదిలో అమలు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. సుబ్బరావు మాట్లాడుతూ అధ్యాపకులకు సాంకేతిక పరిజ్ఞానం మరింత పెంపుదల చేసేందుకే ఇటువంటి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌లుగా జేఎన్‌టీయూ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ సి. శోభాబిందు, సీనియర్ ఆర్కిటెక్ డాక్టర్ రమేష్, లీడ్ క్వాలిటీ ఇంజనీర్ వి. శ్వేతారెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ సదస్సులో వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు ఉన్నారు.

## పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలి



**పోతిరెడ్డిపాలెం(కోవూరు,) ఆగస్టు 5 ప్రభాతవార్త :** గర్భవతులు, బాలింతలు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణం తెలిపారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామంలోని ఎస్టీ కాలనీలో శనివారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా వైఎస్సార్ సంపూర్ణ పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలల్లో చిన్న పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంచే పోషకాలు సమృద్ధిగా ఉన్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణిలు, బాలింతలు బలవర్ధకమైన పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, మహిళా పోలీస్ జ్యోతి, ఆశా వర్కర్లు, గర్భవతులు, బాలింతలు ఉన్నారు.

## ఆక్వా రైతు రామిశెట్టి ఆగడాలను అరికట్టాలి



కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త : కోవూరు మండలం పాటూరు గ్రామంలోని ఆక్వా రైతు అయిన రామిశెట్టి మల్లి చేపలు చెరువులు వేసి పక్కనే ఉన్న పంట పొలాల వారిని తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ కోవూరు మండల బీజేపీ అధ్యక్షుడు ఐ. రఘురామయ్య శనివారం , తదితరులు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాటూరు గ్రామానికి చెందిన కె. శివకుమార్, కె. నాగభూషణంలు చిన్న, సన్నకారు రైతులని, వారు వరి చేసుకుని జీవనం సాగిస్తుంటే వారి పొలాన్ని సాగు చేసుకోనివ్వకుండా రామిశెట్టి మల్లి అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా చేపల చెరువులో కోళ్ల వ్యర్థాలు వేయడం వలన ఆ దుర్వాసన వలన తమ పంటలు పూర్తిగా దెబ్బతిని పోతున్నాయన్నారు. ఈ విషయంలో అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకుని రామిశెట్టి మల్లి బారి నుంచి ఏ ప్రమాదం రాకుండా రైతులను కాపాడాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర నమామిగంగే ప్రముఖ్ ఎం. రమేష్, నేతలు జయచంద్ర, నగేష్, పెంచల్‌రెడ్డి, మల్లికార్జున, షణ్ముగరావు, తదితరులు ఉన్నారు.

## చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాల్లో రోగనిరోధక శక్తి



వేగూరు(కోవూరు), ఆగస్టు 5 ప్రభాతవార్త : చిరుధాన్యాలతో చేసిన ఆహార పదార్థాలు తీసుకోవడం వలన గర్భవతులు, బాలింతల్లో రోగనిరోధక శక్తి ఘననీయంగా పెరుగుతుందనా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే ఆహార పదార్థాల్లో బలవర్ధకమైన పోషకాహారాలు ఉన్నాయనా ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనాసుజన్ అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారంతక్కువ ఖర్చుతో ఐసీడీఎస్ ద్వారా చేపట్టిన స్టాల్‌ప్రాజెక్టు డైరెక్టం ప్రారంభించి రుచి చూశ .ఈ కార్యక్రమంలో సీడీపీవో జ్యోతిఏసీడీపీవో అరుణ, సూపర్‌వైజర్లు, రాధిక, ప్రమీల ఉమా, ప్రసన్న, సుమిత్ర, పద్మావతి, రమణి, నాగభూషణమ్మ, నిర్మల, సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు ఉన్నారు.

## అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడండి



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం అక్కరాజువారికండ్రిక గ్రామంలో అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చూడాలని తహశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్‌కు ఆ గ్రామస్తులు శనివారం విజ్ఞప్తి చేశారు. మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుతో కలిసి వినతి పత్రం అందజేశారు.గతంలో ఈ భూములను జెసిబి ద్వారా చెట్లు తొలగించి చదును చేస్తుంటే అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేసామని వారు పనులు ఆపితే మరలా జెసిబి ద్వారా చదును చేస్తున్నారని వారు తెలిపారు.

## సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్‌గా సుంకే మాల్యాద్రినాయుడు పదవీ కాలం పొడిగింపు



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ సుంకే మాల్యాద్రి నాయుడుకి మరో ఆరు నెలల పాటు పదవీకాలం పొడిగిస్తూ ఉన్న తాధికారులు ఉత్వర్తులు జారీ చేశారు. తన పదవీ కాలం పొడిగించేందుకు సహకరించిన స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ ద్వారా రైతులకు అన్ని ప్రయోజనాలు వర్తింపజేసేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఎస్వీపాలెంలో జనన, మరణ ధృవీకరణ పత్రాలు పంపిణీ



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం ఎస్వీపాళెం పంచాయతీలో శనివారం ఎస్టీలు 14 మందికి వారికి అవసరమైన జనన, మరణ ధృవీకరణ పత్రాల్ని పంపిణీ చేసినట్లు ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు తెలిపారు. ఇటీవల జగనన్న సురక్షలో దరఖాస్తు చేసుకోగా కావలి ఆర్డీవో ద్వారా మంజూరు చేయించి పంపిణీ చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్ వెంగమ్మ, సచివాలయ కార్యదర్శి రామకృష్ణలు చొరవ చూపడాన్ని ఆయన ప్రశంసించారు.

## నాగులవరంలో కాండ్ర సతీష్‌నాయుడు పరామర్శలు



**బిట్రగుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం నాగులవరం పంచాయతీలో శనివారం కాండ్ర యువనేస్తం వ్యవస్థాపక అధ్యక్షులు కాండ్ర సతీష్‌నాయుడు అనారోగ్య కారణంతో మృతి చెందిన తురిమెళ్ళ నారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదే గ్రామంలో పాలేటి రమణయ్య తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి తగిన ఆర్థిక సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట యువనేస్తం సభ్యులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉపాధ్యాయరాలు కట్టా జమీలాకుమారి మృతి



**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త** కావలి పట్టణానికి చెందిన దివంగత కట్టా బాలరాజ్ సతీమణి, విశ్రాంత ఉపాధ్యాయరాలు కట్టా జమీలకుమారి శుక్రవారం తెల్లవారుజామున గుండెపోటుతో స్వర్గస్తులైనారని ఆమె కుమా రుడు కట్టా నోయిల్‌రాజ్ తెలిపారు. ఈమె ఉపాధ్యాయరాలుగా అంకిత భావంతో పనిచేసి ఎంతో మంది బాలబాలికలకు విద్యాబుద్ధులు నేర్పి వారికి బంగారు భవిష్యత్‌ను అందించారు. ప్రతి ఒక్కరికి తలలో నాలికగా మెలిగి అడిగిన వారికి సహాయం చేస్తూ ఎల్లవేళలా సమాజ శ్రేయోభిలాషిగా వుంటూ ఆధ్యాత్మిక చింతనలో ఆదర్శ మహిళగా క్రైస్తవ సమాజంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న కావలి, పరిసర ప్రాంతాల క్రైస్తవ సమాజం బాధాతృప్త హృదయాలతో ఆమెకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె అంత్యక్రియలు శనివారం బంధు మిత్రులు, శ్రేయోభిలాషుల మధ్య కావలి పట్టణంలోని క్రైస్తవ సమాధుల తోటలో ఘనంగా జరిగాయి.

## ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ దంపతులు



**బుచ్చి ఆగస్టు 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీలోని మైనార్టీనాయకులు డాక్టర్ షేక్ . అల్లాబక్ష, కౌన్సిలర్ షేక్ షకిలాబేగం కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ అల్లాబక్ష మాట్లాడుతు అసంపూర్తిగా ఉన్న మున్సిఫల్ భవనానికి కోటి 75 లక్షలు నిధులు మంజూరు చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.కొద్ది రోజులలో పని ప్రారంభించనున్నట్లు చెప్పారు. అలాగే చైర్‌పర్సన్ మోర్ల సుప్రజకు, కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి కూఆ వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## అధికారులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలి




**ఉదయగిరి ఆగస్టు 5 ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని స్త్రీశక్తి భవన్‌లో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి మూలే పద్మజా వినయ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల జడ్‌పిటిసి మోడి రామాంజనేయులు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు రెవిన్యూ పంచాయితీరాజ్,ట్రాన్స్‌కో,అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటే సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు.కొంతమంది అధికారులు రైతుల సమస్యలను పరిష్కరించడం లేదని కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.2024లో జరగబోయే ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయం సాధించాలంటే ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతు టువీలర్,పోర్‌విలర్,నడిపే వాహనదారులు ఖచ్చితంగా వాహనానికి సంబందించిన పత్రాలు కలిగి హెల్మెట్ ధరించాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన జీవో ప్రకారం ఇకపై వాహనదారులు సరైన పత్రాలు లేకుండా పట్టుబడితే 10 వేల రూపాయాలు జరిమానా 2 లేదు,3 రోజులు జైలు శిక్ష ఉంటుందని ప్రతి ఒక్కరు జాగ్రత్త వహించాలని సూచించారు.ఈకార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు మూలే వినయ్‌రెడ్డి మండల ఉపాధ్యక్షులు మట్ల శాంతి ,జిల్లా కో ఆప్షన్ సభ్యులు గాజుల తాజుద్దీన్,ఎంపిడిఒ ,తహసిల్దారు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చామదలలో గడప,గడపకు మనప్రభుత్వం



**జలదంకి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త:** జలదంకి మండలం చామదలలో రెండవరోజు శనివారం గడప,గడపకు మనప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ఉదయగిరి నియోజకవర్గ వైకాప సమన్వయకర్త మేకపాటి రాజగోపాల రెడ్డి గ్రామంలోని ప్రతిఇంటికి తిరిగిప్రభుత్వం చేపట్టిన సంక్షేమపదకాలను గూర్చి వివరించాడు .సంక్షేమపదక బ్రోచర్‌లను అందజేశాడు.సమస్యలను అడిగితెలుసుకున్నాడు.ప్రధానగ్రామంపూర్తి అనంతరం పంచాయతీ పరిధిలోని వేణుగోపాలపురం,గిరిజనకాలని,ఆదిరెడ్డిపాళెంలలో కార్యక్రమాన్ని నిర్వహించారు .ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనునిత్యం ప్రజాక్షేమమే పరమావదిగ పనిచేస్తున్నాడని కావున అందరు మరోకసారి ఆయనకు అండగ నిలవాల్సిన అవసరం వుందని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చేవూరి జనార్దన్‌రెడ్డి సర్పంచ్ పలుకూరి సీతారావమ్మ,జలదంకి సొసైటి అధ్యక్షుడు కేతిరెడ్డి రవింద్రారెడ్డి,మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,చామదల సచివాలయాల కన్వీనర్ చినలక్ష్మీనరసారెడ్డి,ఎం.పి.టి.సిలు దేవలపల్లి విజయభాస్కర్‌రెడ్డి,పసుపులేటి అమరావతిప్రసాద్,కమ్మవారిపాళెం సర్పంచ్ తమ్మినేని సతీష్‌బాబు,జగ్గయ్యానాయుడు,వంటేరు లక్ష్మీనరసారెడ్డి,కోటిరెడ్డి ,తదితరనేతల తోపాటు హౌసింగ్,పి.ఆర్,ఆర్.డబ్లు.ఎస్ ఎ.ఇలు ప్రసాద్,వాణి,సతీష్,వ్యవసాయశాఖాదికారి జి శైలజ, పంచాయతీ కార్యదర్శి బుజ్జమ్మ,గ్రామ సచివాలయ సిబ్బంది,గ్రామ వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విత్తనాల కిట్లు పంపిణి



**జలదంకి, ఆగస్ట్ 5, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయం చేయు షెడ్యూలు కులాలకు చెందిన పొదుపు సంగాల మహిళలకు శనివారం విత్తనాల కట్లు పంపిణిచేశారు.ఎస్.సి కార్పోరేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ అధికారి సెల్వి స్తానిక ఎం.పి.డి.ఒ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఈకిట్లను లబ్దిదారులకు అందజేశారు. ఈసందర్బంగ ఆమె మాట్లాడుతు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఎంపికచేసిన వారికి అందజేస్తున్నామని దీనికి అవసరమైనవన్నీ కార్పోరేషన్ బరాఇస్తుందని తెలిపారు.మొదటివిడతగ విత్తనాలు, అనంతరం డ్రమ్స్,పేపర్‌ప్లేట్లు,టార్పాలిన్ ప్లేట్లు వంటివి ఇవ్వడం జరుగుతుందని వీటి విలువ పదివేలవరకు వుంటుందని ఆమె వివరించారు.ఈకార్యక్రమంలో వింజమూరు డివిజన్ ఎం.టి ఆంజనేరెడ్డి,ఎల్.టి సుజాత రైతులు పాల్గొన్నారు.

## పిల్లల పట్ల తల్లితండ్రులు శ్రద్ధ చూపాలి



**రాపూరు, ఆగష్టు 5 ప్రభాతవార్త** పిల్లల పట్ల తల్లితండ్రులు చదువు విషయంలో శ్రద్ధ చూపాలని సిద్ధవరం ప్రాదమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని సయ్యద్ షకీలా సూసించారు. మండల విద్యాశాఖాధికారి గుండవోలు శ్రీనివాసుల ఆదేశాల మేరకు శనివారం పాఠశాలలో ఆమె విద్యార్థుల తల్లితండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థుల ప్రోగ్రస్ కార్డులను తల్లితండ్రులకు ఆందజేశారు. తాము పాఠశాలల్లో ఏ రోజుకు ఆరోజు పాఠ్యాంశాలు భోదన అనంతరం విద్యార్థులకు హోంవర్క్‌గా ఇవ్వడం జరుగుతుందని వాటిని ఇంటి వద్ద తల్లితండ్రులు పిల్లల చేత చేయించి పంపడంతో పాటు ఇంటి వద్ద కనీసం30 నిమిషాలైనా వారిని చదివించాలన్నారు. మద్యాహ్నభోజనం పథకం పిల్లలకు అందుతున్న విదానాన్ని పాఠశాలపనిదినాలలో స్వయంగా వచ్చి పరిశీలించాలని అందులో లోటు పాట్లు ఎవైనా వుంటే ఇందుకు సంబందించి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు.

## పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి నిత్య అన్నదానానికి రూ.5 లక్షలు




**పెంచలకోన(రాపూరు), ఆగష్టు 5ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య అన్నదానానికి శనివారం స్వామి భక్తులు రూ. 5లక్షల రూపాయిలను విరాళంగా ఆందజేశారు. చిత్తూరు జిల్లా వాస్తవ్యులు గుంటకట్టిశ్రీనివాస మూర్తి వారి ధర్మపత్ని సావిత్రమ్మలు స్వామి వారి నిత్య అన్నదానానికి మహారాజ పోషకులుగా రూ. 5 లక్షలరూపాయిల విరాళాన్ని ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డికి ఆందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారినిత్య అన్నదానానికి మహారాజ పోషకులుగా రూ. 5 లక్షల విరాళం ఆందజేసిన దాతలకు ఇఒ స్వామి వారి చిత్రపఠాన్ని, స్వామి వారి తీర్థ ప్రసాదాలను ఆందజేశారు.

## నాడు-నేడు పనులు త్వరితగతిన పూర్తి చేయండి



**ఉదయగిరి ఆగష్టు 5 ప్రభాతవార్త** ఉద యగిరి మండలంలోని మెయిన్ మండల ప్ర జాపరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంఇఒ షేక్ మస్తాన్‌వలి ఆఖస్మికంగా తనీఖి చేశారు. పాఠశాలలో జరుగుతున్న మనబడి -నాడు నేడు పనులను పరిశీలించిన ఆయన మా ట్లాడుతు నాడు-నేడు పనులలో నాణ్యమైన మెటిరియల్ వాడాలని కాంట్రాక్టర్‌కి సూ చించారు. నాణ్యతతో త్వరతగతిని పనులు పూర్తి చేయాలని ఆగస్టు 15 లోపు పాఠశాల నాడు-నేడు పనుల జాయింట్ అకౌంట్ నందు గల నగదు మొత్తాన్ని వినియోగించి పనులు పూర్తి చేయాలని ప్రధానోపాద్యాయులకు,నాడు-నేడు కమీటికి సూచించారు.

## కోటి రూపాయిలు దాటిన పెంచలస్వామి హుండీ రాబడి



**పెంచలకోన(రాపూరు), ఆగష్టు 5ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి హుండీ రాబడి రికార్డుస్థాయిలో తోలిసారిగా రూ. కోటి రూపాయిలు దాటింది. శుక్రవారం కోనలో జరిగిన హుండీ లెక్కింపులో మే 18వ తేదినుండి ఆగష్టు 4వ తేది వరకు 78 రోజులకు గాను స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా రూ.1,24,69,785 రాబడి వచ్చినట్లు ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. దీంతో పాటు 000.425.000 గ్రాముల మిక్సిడ్ బంగారు ఆభరణాలు, మిక్సిడ్ వెండి కెజి 0006.100.000 గ్రాములు వచ్చినట్లు ఆయన చెప్పారు. వీటితో పాటు విదేశి కరెన్సీ యూఎస్ డాలర్స్,కూవైట్ దినార్‌లు, యూరో ఇపిన్ కరెన్సీ,బ్యాంకాంక్‌కరెన్సీ, కోరియా వోన్, కెనడా సిస్యూ,టర్కియే బిన్,లు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో ఆలయ సహాయకకమీషనర్, ధర్మకర్తలి మండలి సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు, కోన అవుట్ పోస్ట్ సిబ్బంది, జిల్లా ఎస్‌బిఐ బ్యాంకురిటైర్డ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ నెల్లూరు వారు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, తదితరులుపాల్గోనగా లెక్కింపు కార్యక్రమాన్ని నెల్లూరు దేవాదాయశాఖ అధికారి ఇస్పెక్టర్ యం. సుధీర్ బాబు, రాపూరు సర్కిల్ ఇనస్పెక్టర్ జి. కోటేశ్వర రావు, తదితరులు పర్యవేక్షించారు.

## ఢీ వార్మింగ్ మాత్రల పంపిణీ పోస్టర్ ఆవిష్కరణ




**రాపూరు, ఆగష్టు5 ప్రభాతవార్త** జాతియ నులిపురుగుల మాత్రల పంపిణీ (డీవార్మింగ్) పోస్టర్‌ను శనివారం రాపూరు మండల ప్రజా పరిషత్‌కార్యలయంలో వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారి ఆధ్వర్యంలో తహశిల్దార్ఐ.ఎస్ ప్రసాద్,యంఇఓలు గుండవోలు శ్రీనివాసులు,జిలానీ బాషా, యంపీడీఓ కార్యలయం పర్యవేక్షకుడు సిహచ్ శివ బాస్కర రావు,లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ప్రమిలా రాజకుమారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లావైద్య ఆరోగ్యశాఖాధికారి ఆదేశాల మేరకు ఈ నెల 10 వ తేది గురువారం జితియ నులిపురుగుల నివారణా దినోత్సవంసందర్భంగా మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాదమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, జూనియర్,డిగ్రీకళాశాలలు ప్రభుత్వ పాఠశాలలో వున్న 1 నుండి 19 సంవత్సరాల లోపు విద్యార్థులందరికి ఈ మాత్రలు పంపిణీ యంఇఓ ఆధ్వర్యంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 12700 మంది పిల్లలకు ఈ మాత్రలుపంపిణీ చేయనున్నట్లు ఆమె తెలిపారు. ఆ రోజు మాత్రలు మింగని విద్యార్థులకు తిరిగి 17వ తేది గురువారం తిరిగిఈ మాత్రలు మింగించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆధికారి నాగయ్య, యంపిఇహెచ్ఓ మాలకోండయ్య, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, ఆరోగ్య కార్యకర్త హరిత తదితరులున్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని నిత్య కళ్యాణం





**పెంచలకోన(రాపూరు), ఆగష్టు 5 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శని వారం శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి కళ్యాణం వైభవంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామి వారికి ప్రత్యేకంగా అబి షేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు.అనంతరం ఉదయం 9.30 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి అమ్మ వార్లను ప్రత్యేకంగా అలంకరించివేదపండితులు, వేదమంత్రాలు, మంగళవాయిద్యాల మద్య స్వామి వారి కళ్యాణాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి వారిని ప్రత్యేకంగా ఆలంకరించి తిరుచ్చిపై వుంచి బోయిలు మొసుకుంటూ వచ్చి స్వామి వారి సహస్ర దీపాలంకరణమండపంలో వుంచి వేదపండితులు స్వామి వారికి ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు స్వామి వారినిదర్శించుకోని పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయసహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది వర్యవేక్షించారు.

## కొమ్మరపూడిని నాశక్తికి మించి అభివృద్ధి చేశా



**నెల్లూరు ఆగష్టు 5, ప్రభాతవార్త-వైద్యం** కొమ్మరపూడి గ్రామాభివృద్ధికి గత నాలుగేళ్ళలో నా శక్తికి మించి అభివృద్ధి చేశానని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని కొమ్మరపూడి గ్రామంలో మహాశక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు పాల్గొన్నారు. శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు సీఎం అయితే 18ఏళ్లు నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500లు, తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లో చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి రూ.15వేలు, దీపం పథకంతో ఏడాదికి ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చే వరకు నిరుద్యోగ భృతి ద్వారా నెలకు రూ.3వేలు అందించడం జరుగుతుందని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి వివరించారు. మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ జన్మదిన వేడుకలు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 5,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి జయవర్ధన్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం కార్పొరేషన్ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ నందు వారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కార్యాలయానికి విచ్చేసిన మేయర్‌కు విద్యార్థులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆయురారోగ్యాలతో ప్రజలకు మంచి పరిపాలన అందించాలని, అల్లా ఆశీస్సులు మేయర్ స్రవంతి వర్ధన్‌కు ఎప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం అభిమానులు పెద్దఎత్తున మేయర్ ఛాంబర్‌కు చేరుకుని మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్పొరేషన్, ఉద్యోగులు సిబ్బంది పుష్పగుచ్ఛాలతో మేయర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. 19వ డివిజన్ కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతిప్రియ దంపతులు, కోఆప్షన్ మెంబరు షేక్ వహీదా దంపతులు మేయర్ స్రవంతి జయవర్ధన్‌ను కలుసుకుని పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి, వారు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని, మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం మేయర్ కేక్‌ను కట్ చేసి అందరికి పంచిపెట్టారు.

## స్వాతంత్ర దినోత్సవ పేరెడ్‌కు జవహర్ భారతి విద్యార్థి ఎంపిక



**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్రంలో ఈ నెల 15వ తేది జరిగే స్వాతంత్ర దినోత్సవ పేరెడ్‌కు కావలి జవహర్ భారతి డిగ్రీ కళాశాల బిఎస్సీ 3వ సంవత్సరం విద్యార్థి వై.బాలాజీ ఎంపికయ్యారు. ఈ ఎంపిక పట్ల జవహర్ భారతి కళాశాల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కె.రాజగోపాల్‌రెడ్డి,అధ్యాపక, అధ్యాపకేతర బృందం, ఎన్‌సిసి ఆఫీసర్ కిరణ్‌కుమార్, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**అల్లూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త** గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని అల్లూరు మండల పరిధిలోని ఇస్కపల్లి పంచాయతీ ఇస్లాంపేటలో శనివారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. శాసనసభ్యులు ప్రతాప్‌కుమార్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి ఆదిలక్ష్మితో కలిసి గ్రామంలో పర్యటించారు. వారికి స్థానికులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల బుక్‌లెట్లు అందజేసి పథకాలు అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమానికి ఆంధ్ర రాష్ట్రంలో పెద్దపీట వేసింది జగనన్న ప్రభుత్వమని తెలిపారు. అర్హులైన వారందరు స్థానిక సచివాలయంలోని వాలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలు పొందవచ్చునని తెలిపారు. ప్రతి కుటుంబానికి మేలు జరిగిందంటేనే జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఎన్నుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, ఎంపిపి దర్శిగుంట శశిరేఖ, వైసిపి మండల కన్వీనర్ దండా కృష్ణారెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, కోడూరు సాధక్‌రెడ్డి, బీద రమేష్‌యాదవ్, ఉస్మాన్ షరీఫ్, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి




**బుచ్చి ఆగస్టు 5ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండల భారతీయ జనతాపార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గండి రఘురామయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రఘురామయ్య మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌లోని పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను పక్కదారి పట్టించిన రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని పార్టీలకు అతీతంగా జిల్లాలో ఉన్న సర్పంచ్‌లు,వార్డు మెంబర్లను కలుపుకొని బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈనెల 10 వ తేది జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. బుచ్చిరెడ్డిపాలెంలోని 13 పంచాయితీల సర్పంచ్‌లు,పార్టీనాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చ జిల్లా ప్రధానకార్యదర్శి పెంచల ప్రసాద్, జల్లా కార్యవర్గ సభ్యులు మాటేటి రత్నప్రసాద్, సన్నపురెడ్డి అంకిరెడ్డి, మండల ఉపాధా ్యక్షులు వన్నెపంట బాల రాఘవరెడ్డి, కోపోలు మస్తానయ్య, కిసాన్‌మోర్చ మండలాధ్యక్షులు నెల్లూరు సుబ్రమణ్యం, ఓబిసి మోర్చ మండలాధ్యక్షులు అల్లం మస్తానయ్య, యువమోర్చ మండల అధ్యక్షులు గెండి పెంచల క్రిష్ణ, దళితమోర్చ మండలాధ్యక్షులు తాటిపర్తి పెంచలయ్య పాల్గోన్నారు.

## విశ్వరూప మహాసభతో మాదిగల సత్తా చాటుదాం




**మర్రిపాడు, ఆగస్ట్5ప్రభాతవార్త:** షెడ్యూల్ కులాల వర్గీకరణకు ప్రనస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పి జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసు దేవరావు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ డిమాండ్ చేశారు. మర్రిపాడు మండలం ఎస్సీ కాలనీలో ఎంఎస్‌పి మండల ఇన్‌చార్జ్ సోంపల్లి హజరత్ మాదిగ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ కార్యక్రమంలో సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఛలో హైదరాబాద్‌కార్యక్రమానికి ఆత్మకూరు నియోజక వర్గంలోని మర్రిపాడు మండలంలోని మాదిగ ప్రజలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు తమ పోరాటం ఆగదన్నారు. ఎస్సీ వర్గీకరణే లక్ష్యసాధనకు ఆగస్ట్ 3వ వారంలో 20లక్షల మంది ప్రజలతో ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎస్‌పి మండల కోఇన్‌చార్జ్ నల్లిపోగు అంకయ్యమాదిగ, ఎంఎంఎస్ మండల కన్వీనర్ పడ్లపల్లి రమణమ్మ మాదిగ, కన్నెమరకల తిరుపతి మాదిగ, చెన్నకేశవులు, నల్లిపోగు అడివయ్య , వరప్రసాద్ , ఎన్ నాగరాజు, బి.సతీష్ మాదిగ, ఎన్.గురవయ్య, పి.వెంకటేష్, ఎంఎస్‌ఎఫ్ మాదిగల విద్యార్థులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులకు నులి పురుగుల మాత్రలు పంపిణీ

**కొండాపురం, ఆగస్టు 5 ప్రభాతవార్త** మండలంలోని సాయిపేట పంచాయతీ వెల్లటూరివారిపాళెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు శనివారం నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు. సాయిపేట సచివాలయం ఎఎన్‌యం సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసయ్యలు మాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఎఎన్‌యం సుజాత మాట్లాడుతూ నులి పురుగుల మాత్రల వల్ల ఎంతో ప్రయోజనం వుందన్నారు. ముఖ్యంగా రక్తహీనత తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పాతవూరు పురపాలక సంఘ ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన తనిఖీ



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త** కావలి పట్టణం పాతవూరుకు చెం దిన పురపాలక సంఘ ఉన్నత పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. కావలి మున్సిపల్ కమిషనర్ ఇ.కిరణ్, కా వలి మండల విద్యాశాఖాధికారి వన్ గోవిందయ్య, కావలి మండల వి ద్యాశాఖాధికారి టు వెంకట సుబ్బ య్యలు ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కిరణ్ మాట్లాడారు. ఈ పాఠశాల నందు భోజనం చేయు విద్యార్థుల సంఖ్య 57 శాతంగా వుందన్నారు. ఒక వారం తర్వాత 90 శాతానికి చేరుకోవాలన్నారు. ఆ దిశగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులను మోటివేషన్ చేయాల్సి న అవసరం ఎంతైనా వుందన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాలలోనే భోజనం చేయాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కారక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు సి.హెచ్.మధుసూదన్ మాట్లాడారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి తిని రుచిగా వుందన్నారు.

## ప్రసన్నను దీవించిన పురోహితులు



**కోవూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త :** త్వరలో జరగ ున్న ఎన్నికల్లో కోవూరు ఎమ్మెల్యేగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి తిరిగి విజయబావుటా ఎగురవే యాలంటూ పురోహితులు శనివారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఆయనను ప్రత్యేకంగా దీవించి విజయబావుటా ఎగురవేయాలని ఆకాంక్షిం చారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభి వృద్ధి పథంలో పయనింపజేయడమే కాకుండా తన తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటడుల్ ట్ర స్టు ద్వారా ఎంతో మంది అనాథలకు, అభాగ్యులకు లక్షలాది రూపాయలు ఫిక్స్‌డ్ డిపాజిట్ రూపంలో బ్యాంకులో వేసి ఆ బాండ్లను అందించి వారి హృదయాల్లో నిలిచిపోయారని రుత్వికులు పద్మనాభస్వామి కొనియాడారు. రాష్ట్రంలో ఏ ఎమ్మెల్యే తిరగని విధంగా ఇంటింటికీ తిరిగి వారి యోగక్షేమాలను తెలుసుకుని వారి కష్టసుఖాల్లో భాగం పంచుకుంటూ ముందుకు సాగుతున్న ఆయనను ప్రజలంతా దీవించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం రుత్వికులకు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ , వారి కుమారుడు రజిత్‌కుమార్‌రెడ్డిలు వస్త్రాలను అందించి వారి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా పలువురు రుత్వికులు ఎమ్మెల్యేకు మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, సీఐ రామకృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## బిడ్డకు అమ్మ పాలు అమృతం...వరం



**కావలి, ఆగస్టు 5 ప్రభాతవార్త** శిశువు జన్మిం చిన గంట లోపే తల్లి ముర్రు పాలు పట్టడం వల్ల దేశంలో ఏడాదికి రెండున్నర లక్షల మంది చిన్నారులు ప్రాణాలు కాపాడవచ్చునని వై ద్యులు తేల్చి చెబుతున్నారని డాక్టర్ రామ్‌సెం టర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ విశ్వోదయ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఇస్లాంపేట, గాయత్రి నగర్, జొన్నాయిగుంట సంయుక్త కేంద్రంలో శనివారం తల్లిపాల వారోత్స వాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కూనం తాతిరెడ్డి మాట్లాడుతూ తల్లి పాలు శిశువుకు అమృతం, వరమని తెలిపారు. ప్రకృతి సహజసిద్ధమైనది, సురక్షితమైనది, పుష్టికరమైనదేగాక తల్లి పాలు శిశువుకు రోగ నిరోధక శక్తి కలిగిస్తాయన్నారు. యం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు మాన సికంగా, శారీరకంగా ఎదుగుదలకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో 2,3 సచివాలయాల మహిళా సంరక్షణ కార్యదర్శులు కల్పన, పవనకుమారి, శైలజ,అంగన్‌వాడీ టీచర్ మంజుల, అరుణ, శ్యామల పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా మహిళా శక్తిని చూపాలి



**కావలి రూరల్, ఆగస్టు 5 ప్రభాతవార్త** రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేసి మహిళా శక్తిని చూపాలని కావలి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు ద్రోణాదుల వాసంతి తెలిపారు. కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె పంచాయతీలోని సంఘం, శ్రీరాములు వారి దేవస్థానం సెంటర్, కొనదిన్నె గ్రామాలలో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు మహాశక్తి మహిళలు కార్యక్రమం నిర్వహించారు. మహిళా శక్తి వాహనంలో బయలు దేరి ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా ప్రచారం నిర్వహించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి ద్రోణాదుల వాసంతి మాట్లాడారు. మహిళలు అభివృద్ధి చెందాలన్నా, మహిళలకు రక్షణ చేకూరాలన్నా తెలుగుదేశం పార్టీకే సాధ్యమని తెలిపారు.

ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలన్నా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడుని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శక్తి టీం సభ్యులు అమరజ్యోతి, రాపూరి రాధమ్మ, ఇలుపూరి బత్తమ్మ, షేక్ హ సీన, ఆముదాలదిన్నె గ్రామ పంచాయతీ టిడిపి నాయకులు ఉప్పాల మాలకొండయ్య, ఉప్పాల నారాయణ, ఉప్పాల దినేష్, షేక్ రఫీ అహ్మద్, కుడుముల దాసు, జంపాని రమణయ్య,జంపాని అజయ్, శీనయ్య, మాతిన పొట్టెయ్య, సింహాద్రి, మాలకొండయ్య, మోర్ల ఉదయ్, గ్రామంలోని మహిళలు పాల్గొన్నారు.

## ఓటర్ల నమోదులో జాగ్రత్తగా వ్యవహరించండి



**నెల్లూరు ఆగస్టు 5, ప్రభాతవార్త-వైద్యం** ఓటర్ల నమోదు, మార్పుల కోసం ఇంటింటికి తిరిగి జాగ్రత్తగా వ్యవహరించాలని క్లస్టర్‌లకు తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సూచించారు. శనివారం 7, 8 డివిజన్ల క్లస్టర్ ఇన్‌చార్జ్‌లతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరినీ అడిగి ఆయా డివిజన్లలో జరుగుతున్న ఓటర్ నమోదుల గురించి అడిగి తెలుసుకున్నారు. దొంగ ఓట్లు లేకుండా పకడ్బందీగా ఓటర్ సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితోపాటు ముఖ్యనేతలు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు పాల్గొన్నారు.

## నారాయణలో తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన



**నెల్లూరు ఆగస్టు 5, ప్రభాతవార్త-వైద్యం** నారాయణ ఆసుపత్రిలో ప్రపంచ తల్లిపాల దినోత్స వం సందర్భంగా చిన్నపిల్లల వ్యాధుల విభాగం, కాన్పులు, గర్భకోశ వ్యాధుల విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సి పల్ పి శ్రీనివాసులురెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు త్రాగడం వల్ల రోగనిరోధకశక్తి పెరుగుతుందని, విరేచనాలు, జ్వరం, మెదడువాపు లాంటి వ్యాధుల బారినపడకుండా ఉండేందుకు కనీసం బిడ్డకు 6నెలల పాటు తల్లిపాలు ఇవ్వాలన్నారు. పెద్దవారైనా కూడా జబ్బుల బారి నుండి రక్షించేందుకు రోగనిరోధకశక్తి ఎంతో అవసరమన్నారు. తల్లి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే ముర్రిపాలు పట్టించడం ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఎంతో చాలామంది తల్లులు పిల్లలు వాంతులు, విరోచనాలు అవుతున్నాయని చిన్న చిన్న కారణాలతో బిడ్డలకు పాలు ఇవ్వడం ఆపేయడం సరైన పద్ధతి కాదన్నారు. పాలిచ్చే వారు సరైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సాంబశివారెడ్డి, డాక్టర్ నవ్య, అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఆర్ హరీష్, గైనకాలజిస్ట్ సీతాలక్ష్మి, అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుప్రజ, డాక్టర్ మంజుప్రభ, ఆసుపత్రి ఏజీఎం శేఖర్‌రెడ్డి, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేయర్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగ సంఘ నేతలు



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 5,ప్రభాతవార్త** నెల్లూరు నగర పా లక సంస్థ కార్యాలయంలోని మేయర్ ఛాంబర్‌లో శనివారం ఉదయం జరిగిన మేయర్ స్రవంతి జయవర్ధన్ పుట్టిన రోజు వేడు కలలో కార్పొరేషన్ మేయర్ ఇనా యతుల్లాతో పాటు ఉద్యోగసంఘ నేతలు పాల్గొని పుట్టిన రోజు శు భాకాంక్షలు తెలియజేశారు. తెలి పిన వారిలో పీఆర్ఓ కృష్ణారావు, అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ప్రవీణ్, మాజీ నేత దద్దోలు చక్రపాణిలు పాల్గొన్నారు.

## మండలంలో ధర్నాలు నిషిద్ధం



**రాపూరు, ఆగష్టు 5ప్రభాతవార్త** పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ప్రకారం ఆత్మ కూరు ఎస్‌డిపిఓ ఉత్తర్వులు అను చరించి మం డలంలో ధర్మా లు, రాస్తారకోలు,మొదలైనవి నిషిద్ధమని రాపూ రు ఎస్ఐ రంగనాథ్ గౌడ్ తెలి పారు. కావున మండలంలోని అన్ని రాజకీయపార్టీలు,సంస్థలు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎస్ఐ కోరారు. అలా కాకుండా చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా ధర్నాలు,రాస్తారకోలు నిర్వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మాతమ్మ గుడి నిర్మాణానికి కృషి చేస్తా



**చేజర్ల, ఆగస్ట్5 ప్రభాతవార్త:** చేజర్ల మండలం పుల్లనీళ్ళపల్లిలో మాతమ్మ గుడి నిర్మాణానికి ఆత్మకూరు శాసనస ్భ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి సహ కారంతో టిటిడి నిధులతో నిర్మిం చేం దుకు కృషి చేస్తానని చేజర్ల ఎంపిపి తూమాటి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొ న్నారు. శనివారం ఆయన మాతమ్మ జాతరకు 10వేల రూపాయల విరా ళాన్ని అందజేశారు. పుల్లనీళ్ళపల్లికి చెందిన పలువురు ఎంపిపి ని జాతరకు ఆహ్వానించారు. జాతరకు విరాళాన్ని అందజేయడంతోపాటు ఎమ్మెల్యే సహకారంతో గుడి నిర్మాణా నికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జాతర నిర్వాహకులు సబ్బు నాగభూషణం, నాగయ్య, తొండల ఆదినారాయణ, కొత్త ప్రసాద్, బొర్రా వెంకటసుబ్బమ్మ, తాటిపర్తి పెంచలయ్య , బయన్నేడు బుజ్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతో ఆరోగ్యం



**చేజర్ల, ఆగస్ట్5ప్రభాతవార్త:** బిడ్డ పుట్టిన గంటలోగా తల్లి ముర్రుపాలు తాగిస్తే ఆ బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతుడుగా ఉంటాడని ఆదూరుపల్లి, చేజర్ల సెక్టార్ సూపర్‌వైజర్లు వై.సుబ్బరత్నమ్మ, సి.హెచ్.సురేఖలు పేర్కొన్నారు. చేజర్ల మండలం ఆదూరుపల్లిలో , గొల్లపల్లిలో తల్లిపాల వారోత్స వాలను నిర్వహించారు. ఈసందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతమన్నారు. తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం ద్వారా రొమ్ముక్యాన్స ర్, గర్భాశయక్యాన్స ర్ రాకుండా నివారించవచ్చన్నారు. తల్లిపాల వలన వ్యాధినిరోధకశక్తి పెరిగి బిడ్డలు చురుగ్గా ఉంటారన్నారు. స్థానికంగా దొరికే ఆహారపదార్థాల వలన మంచి పోషక విలువలు లభిస్తాయన్నారు. గతంలో గర్భవతులు, బాలింతలకు అదనపు పౌష్టికాహారాన్ని అందజేసేవారని, ప్రస్తుతం ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వారి ఇళ్ళకే సరుకులను (టిహెచ్ఆర్)ఇస్తున్నట్లు తెలిపారు. ఈకిట్‌లో బియ్యం, పుప్పు, ఆయిల్ మూడురకాల ఆహార పదార్థాలు ఉంటాయన్నారు. గర్భవతిగా ఉన్న సమయంలో ప్రతి నెలా క్రమం తప్పకుండా వైద్యపరిక్షలు చేయించుకోవాలన్నారు. ప్రతి నెల 9వ తేదీన స్థానికంగా ఉన్న పిహెచ్‌సిల్లో పరిక్షలు చేయించుకోవాలన్నారు .ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు , గర్భవతులు, బాలింతలు , ఎంఎల్‌హెచ్‌పి కవిత, ఎఎన్‌ఎం జబీనా , నీరజ , ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.